క్లుప్తంగా

అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్యాణి



వరుదు కల్యాణికి అప్పన్న ప్రసాదం అందజేస్తున్న ఏఈవో

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామిని ఆదివారం ఎమ్మెల్సీ వరుదు కల్యాణి దర్శించుకుని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో ఆమె పేరిట అర్చకులు స్వామికి పూజలు చేసి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని, శేషవస్త్రాన్ని ఏఈవో భ్రమరాంబ అందజేశారు.

నేడు వైఎస్సార్ పోషణ కిట్ల పంపిణీ



కోన రామారావు

పరవాడ: రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పార్టీ మండల అధ్యక్షుడు కోన రామారావు తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఈ కార్యక్రమానికి హాజరై గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు పైల సన్యాసిరాజు, పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోన కోరారు.

ఘనంగా వెంకన్న కల్యాణం



వెంకన్న ఉత్సవమూర్తులకు మాంగళ్యధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం : వెంకటాద్రిపై ఆదివారం వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. చాతుర్మాస్య పూజల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా వెంకన్న ఉత్సవమూర్తులను వేదికపై ఆశీనులను చేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టలతో కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామానుజమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సింహాచలం : సుజాతానగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. సుజాతానగర్ మెయిన్ రోడ్డు, పెట్రోల్ బంక్ ఏరియా, ఎ–జోన్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

వైభవంగా సత్యసాయి నగర సంకీర్తన



అగనంపూడి పునరావాసకాలనీల్లో నగర సంకీర్తన చేస్తున్న సత్యసాయి భక్తులు

అగనంపూడి: అగనంపూడి, ఉక్కునగరం సత్యసాయి భజన మండలి సారధ్యంలో అగనంపూడి నిర్వాసితకాలనీల్లో నగర సంకీర్తన చేపట్టారు. భగవాన్ సత్యసాయి జయంత్యుత్సవాలను పురస్కరించుకొని పెదమడక సంపత్ వినాయక ఆలయం నుంచి ప్రారంభించి సెక్టార్–1,2,3 కాలనీలతోపాటు పరిసర ప్రాంతాల్లో నగర సంకీర్తనలు చేశారు. సత్యసాయి భజన మండలి ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులతో భక్తి పాటలు ఆలపించారు. ఉక్కునగరం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జి.రామకృష్ణ సారధ్యంలో చేపట్టిన కార్యక్రమంలో విందలు పైడినాయుడు, మోటూరి రమణ, బి.సత్యనారాయణ, వి.నారాయణరావు, బి.వి. సుబ్బారావు, వి.వరహాలు, డాక్టర్ రామారావు, కె.జలక్ష్మి, పి.పంకజం, త్రివేణి, సత్యవతి పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా..
సీఎం జగన్ పాలన

- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్
- రూ.40 లక్షలతో నిర్మించిన పెదనాయుడుపాలెం సచివాలయం ప్రారంభం



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సబ్బవరం: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. మండలంలోని సబ్బవరం శివారు పెదనాయుడుపాలెం గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షలతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలకు విమర్శించడం తేలిక అన్నారు. అభివృద్ధి చేసేవారికి దాని విలువ తెలుస్తుందన్నారు. మండలంలోని వంగలిలో నిర్మించే పెట్రో వర్సిటీకి రైతులతో కనీసం గ్రామసభలు నిర్వహించకుండా, వారి అభీష్టంతో పని లేకుండా శంకుస్థాపన నిర్వహించారన్నారు. రైతులను ఒప్పించి సమస్యను పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వేయించిన ఆసకపల్లి, లంకెలపాలెం రోడ్డు మూడేళ్లకే పెద్దపెద్ద గుంతలతో అధ్వానంగా మారిందంటే ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పెదనాయుడుపాలెం సచివాలయ కన్వీనర్ సబ్బవరపు నాగభూషణం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యేతో పాటు మిగిలిన ప్రజాప్రతినిధులు, అభిమానులకు తినిపించారు. మండలంలోని పలు రోడ్లను ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. మండలంలోని పెండింగ్‌లో ఉన్న అనకపల్లి–లంకెలపాలెం రోడ్డుకు రూ.2.20 కోట్లు మంజూరు కావడంతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. అంతకాపల్లి–గొటివాడ రోడ్డు రూ.90 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజల చిరకాల వాంఛ సబ్బవరంలోని పాతరోడ్డు–గుల్లేపల్లి రోడ్డును రూ.9.80 కోట్లతో 60 అడుగుల మేర విస్తరించనున్నట్లు తెలిపారు. అనకాపల్లి–ఆనందపురం జాతీయ రహదారి విస్తరణ అనంతరం అక్కిరెడ్డిపాలెం నుండి అనకాపల్లి వరకూ ఉన్న బైపాస్ రోడ్డును రూ.12 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే పెందుర్తి, అనకాపల్లిలో అభివృద్ధి పనులు పూర్తికాగా సబ్బవరంలో చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్‌రాజ్, మండల జేసీఎస్ కన్వీనర్ సబ్బవరపు ముత్యాలనాయుడు, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యుడు సబ్బవరపు శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ మండల లక్ష్మణ, పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు, సీనియర్ నాయకులు బోకం రామునాయుడు, బోను గంగునాయుడు, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఐడి బాబు, స్థానిక నాయకులు సబ్బవరపు సత్యనారాయణ, సబ్బవరపు నాగభూషణం, బోకం రామకృష్ణ, లాలం కన్న తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం



నూకరాజు కుటుంబ సభ్యులకు ఫిక్సిడ్ డిపాజిట్ బాండు, నిత్యావసర సరకులు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆవిష్కరించిన భరతమాత విగ్రహం



ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

సబ్బవరం: సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తోటి పూర్వ విద్యార్థి కష్టంలో ఉండటంతో సాయమందించి ఔదార్యం చాటుకున్నారు. 2000–01 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులంతా ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అసకపల్లికి చెందిన కర్రి నూకరాజు తాను పని చేస్తున్న ఫార్మా కంపెనీలో శరీరంపై లిక్విడ్ ఒలిగి శరీరమంతా కాలిపోయిన సంగతి తెలుసుకుని రూ.62 వేలు వసూలు చేశారు. అందులో రూ.50 వేలు ఫిక్సిడ్ డిపాజిట్ చేయడంతో పాటు రూ.12 వేలతో నూకరాజు ఇంటికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగంపల్లి వెంకటరావు, కుసుమ, మండల చక్రవర్తి, జెట్టి శ్రీను, తీడ పెద శ్రీను, తీడ చిన శ్రీను, బండి శివకుమార్, గొంతిన నాగరాజు, చిత్రాడ త్రినాథ్, కందుల శ్రీనివాస్, కోండ్రుపు శివలక్ష్మి, బోకం శివలక్ష్మి, కరణం సుధ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

సబ్బవరం: సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాలలో 1992–97 మధ్య కాలంలో పదో తరగతి వరకూ చదివిన పూర్వ విద్యార్థులంతా 26 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా అందించిన భరతమాత విగ్రహన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పీబీవీఎస్ఎన్ రాజు, పిల్లల శేఖర్, గోర్లి దేముడుబాబు, కిల్లంపల్లి ఈశ్వరరావు, ఎం. వీరబాబు, రాజ్‌కిరణ్, శ్రీనివాస రాజేష్, సింగంపల్లి సత్యనారాయణ, ఎం. కోటేశ్వరరావు, బోకం కృష్ణ, లగుడు రమేష్‌బాబు, ఎం. మణిభాస్కరరెడ్డి, బోండా బాల వరప్రసాద్, గొంప సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి విశిష్టమైనది



గిరిజాగృతి అసోసియేషన్ సభ్యులు, బాలికలతో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

గోపాలపట్నం: గిరిజనుల ఆచార వ్యవహారాలు, జీవన పద్ధతులు, వారి సంస్కృతి విశిష్టమైనవని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లుపల్లి సుభద్ర అన్నారు. గిరిజాగృతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గోపాలపట్నం కైట్స్ కంప్యూటర్ కాలేజీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు తమ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ జి.బాలకృష్ణ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకుని.. తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గిరిజాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు మూరి సింహాచలం మాట్లాడుతూ తమ అసోసియేషన్ తరపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, మెడికల్ అధికారి డాక్టర్ లీలా ప్రసాద్, కైట్స్ కాలేజీ కార్యదర్శి నాదెళ్ల జ్యోతి, హిందీ మంచ్ కోనా శ్రీధర్, ప్రిన్సిపాల్ భీమాశంకర్, గిరిజాగృతి అసోసియేషన్ కార్యదర్శి వి.కె.దొర, ఏపీటీఎఫ్ అధ్యక్షుడు సూర్రెడ్డి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సమాజంపై అవగాహన అవసరం



వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

గోపాలపట్నం: విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని రిటైర్డ్ అధ్యాపకుడు, రచయిత ఆళ్ల అప్పారావు సూచించారు. గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ రెండో విడత సంబరాలు నిర్వహించారు. లైబ్రేరియన్ ఎస్.వి.నరసింహం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వాతంత్య్రోద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగి, గ్రంథాలయ సీనియర్ పాఠకుడు ఘంటసాల ఓంకర మూర్తి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉద్యమ ఘట్టాలతో రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించి, విద్యార్థులకు అందించారు. దేశ భక్తిపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం.వాసుదేవరావు, గోపాల్ నాయుడు, దమ్ము ఓంకార్, మనోహర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భువనేశ్వరి మాత ఆలయంలో పారాయణం



ఆరిపాకలోని భువనేశ్వరి మాత ఆలయంలో పారాయణ చేస్తున్న సేవా కమిటీ బృందం

అగనంపూడి: అగనంపూడికి చెందిన శ్రీ బొర్రమాంబ పారాయణ సేవా సమితి సారధ్యంలో సబ్బవరం మండలం ఆరిపాక గ్రామంలోని మాతా భువనేశ్వరి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పారాయణం చేశారు. లలిత సహస్ర పారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణంతో భక్తులను పరవశించిపోయారు. కార్యక్రమంలో 50 మంది పారాయణ బృందానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు అభినందన

పరవాడ: ఐక్యంగా పోరాడి డస్ట్ అలవెన్స్ సాధించుకున్న ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. డస్ట్ అలవెన్స్ సమస్యను పరిష్కరించాలని కార్మికులంతా సమ్మె చేసి సాధించారన్నారు. రెండేళ్లుగా అగ్రిమెంటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యం మొండి వైఖరిపై కార్మికవర్గం తిరుగుబాటు చేసి విజయం సాధించారని అన్నారు. ఇంకా ఎన్టీపీసీ కార్మికులను అనేక సమస్యలు వెంటాడుతున్నాయని వాటి పరిష్కారానికి యాజమాన్యం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

టీటీడీ సన్నాయి విద్వాంసులకు సత్కారం



టీటీడీ సన్నాయి విద్వాంసులను సన్మానిస్తున్న చంద్రమౌళి దంపతులు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం స్వామికి పుష్పార్చన, సహస్ర నామార్చన, నక్షత్ర హారతి, కుంభహారతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ దేవస్థానం సన్నాయి విద్వాంసులు ఆర్.భీమారావు, సహ వాయిద్య కళాకారులు కె.కృష్ణారావు, కె.రమణ, ఎల్.లోకేష్‌లను షీలానగర్‌కు చెందిన మాజీ కాంట్రాక్టర్ సీహెచ్ చంద్రమౌళి, లక్ష్మి దంపతులు సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎస్టీబీఎల్ అధినేత గుత్తికొండ బాలాజీ, శ్రీ తిరులమ బాలాజీ దివ్యక్షేత్రం ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ రిఫరీ లక్ష్మికి సత్కారం



అండిబోయిన లక్ష్మిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి

పెదగంట్యాడ: నేషనల్ పవర్ లిఫ్టింగ్ రిఫరీగా నియమితులైన అండిబోయిన లక్ష్మిని ఆదివారం సత్కరించారు. మోహన్ సెకండరీ స్కూల్ అధినేత మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. శాలువతో సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ డేనియల్ కుమార్, కార్పొరేటర్లు ఉరుకూటి చందు, దల్లి గోవింద్, ఏజే స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి బౌద్ధమే శరణ్యం



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బుద్ధ విహార దమ్మ సంఘం సభ్యులు

సింధియా: ప్రపంచ శాంతికి బౌద్ధమే శరణ్యమని, నేటీ యువత కుల మతాలకు అతీతంగా బౌద్ధమతాన్ని స్వీకరించి బుద్ధుని మార్గాన్ని అనుసరించాలని బుద్ధ విహార ఆర్గనైజింగ్ సెక్రటరీ పెయ్యిల సిద్ధార్థ అన్నారు. జీవీఎంసీ 62వ వార్డులోని ఉపాలి బుద్ధ విహార్ దమ్మ సంఘం వద్ద ఆదివారం బుద్ధుని కంచు విగ్రహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బౌద్ధ సంస్కృతిని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భీమారావు, సభ్యులు డి.నటరాజ, కాకర పోలారావు, భాస్కరరావు, ధర్మారావు, మాట కృష్ణారెడ్డి, సిద్ధార్థ కిషోర్, చందు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు

- ఘనంగా స్వర్ణపుష్పార్చన
- కనుల పండువగా నిత్య కల్యాణం
- వైభవంగా గరుడసేవ



నిత్య కల్యాణంలో జీలకర్రబెల్లం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు



నిత్యకల్యాణంలో పాల్గొన్న ఉభయదాతలు



స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకుడు, భక్తులు, అధికారులు

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం వైభవంగా ఆర్జితసేవలు జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి స్వర్ణపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను ఆశీనులను చేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. 108 స్వర్ణసంపెంగ పుష్పాలతో స్వామికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించి, ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. అర్చకులు చక్రపాణి తదితరులు ఈ పూజ నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ సునీల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విశేషంగా నిత్య కల్యాణం..

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి ఘనంగా నిత్యకల్యాణం నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్ఠింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

వైభవంగా గరుడసేవ..

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం గరుడసేవ వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని గరుడవాహనంపై అధిష్ఠింపజేశారు. అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించి విశేషంగా హారతులు అందజేశారు. భక్తులను గరుడవాహనం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు తదితరులు పూజ నిర్వహించారు.

రక్తదానం ఎంతో గొప్పది



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు



రక్తదానం చేస్తున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు

సింహాచలం : రక్తదానం ఎంతో గొప్పదని 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు. ఫ్రెండ్‌షిప్ డేని పురస్కరించుకుని ఆదివారం చిన ముషిడివాడలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుడు మజ్జి రఘు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ముమ్మన దేముడు ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టవచ్చన్నారు. యువతీ యువకులు ఏటా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఏడాదికి ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి కూడా మంచిదని తెలిపారు. ఫ్రెండ్‌షిప్ డే రోజు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుడు మజ్జి రఘుని అభినందించారు. శిబిరంలో 50 మంది యువత రక్తదానం చేశారు.

సేకరించిన రక్తాన్ని విశాఖ బ్లడ్ సెంటర్‌కి అందజేశారు. కార్యక్రమంలో విశాఖ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు డాక్టర్ బీవీఏ నాయుడు, వైఎస్సార్‌సీపీ 97వ వార్డు అధ్యక్షుడు మెంటి మహేష్, నాయకుడు ముచ్చకర్ల దారప్ప, జీవీఎంసీ కౌన్సిల్ సభ్యుడు మళ్ల తులసీరామ్, చిక్కాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నవ్వుల్లో ముంచెత్తిన వినోదాల విందు



కామెడీ స్కిట్ ప్రదర్శిస్తున్న సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాశ్

సీతంపేట: ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ నెలవారీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన వినోదాల విందు కామెడీ షో ప్రేక్షకులను అలరించింది. క్లబ్ వ్యవస్థాపకుడు ఎం.వి.సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాశ్, డేవిడ్‌రాజు, రావి గోపీకృష్ణ, శివజ్యోతి, భానుప్రకాష్, నాంచారయ్య, నాగ గణేష్, రంగారావు, త్రినాథ్, భాస్కరాచారి, దుర్గాప్రసాద్, పుష్యమి, అన్వేషు, శివ, మల్లిక, సీత ప్రదర్శించిన కామెడీ స్కిట్లు కడుపుబ్బా నవ్వించాయి. వీటిలో కుక్క కరిచింది, కవితల పోటీ, జస్ట్ ఫర్ చేంజ్, హిందీ నేర్చుకునేందుకు, షాపింగ్, కుక్క తినేసింది, డిగ్రీ పోయింది, టీవీ యాంకర్, వదిన స్కిట్లు ఆహుతులను నవ్వుల్లో ముంచెత్తాయి. కార్యక్రమంలో దాడి సత్యనారాయణ, నందూరి రామకృష్ణ, తిలక్ పట్నాయక్, బి.మాల్యాద్రి, బాండంగీర్ సాయి తదితరుల చేతుల మీదుగా కేక్ కట్‌చేసి ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.

సంగీతంతో మానసిక ప్రశాంతత



స్టీల్‌ప్లాంట్ సీవీవో కరుణరాజుకు మొక్క అందజేస్తున్న విస్కా ప్రతినిధులు

ఉక్కునగరం: మధురమైన సంగీతంతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని స్టీల్‌ప్లాంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సీవీవో) ఐఎఎస్ డాక్టర్ ఎస్.కరుణరాజు అన్నారు. విస్కా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆంధ్రకేసరి కళాక్షేత్రంలో ప్రముఖ దర్శకులు కె. విశ్వనాథ్, లలిత సంగీత దర్శకులు మహాభాష్యం చిత్తరంజన్‌ల సంస్మరణార్థం ఏర్పాటు చేసిన సినీ, లలిత సంగీత విభావరి మధురంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని సీవీవో ముఖ్య అతిథిగా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. సినీ, లలిత గీతాలతో ఇటువంటి సంగీత విభావరిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఏయూ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ మండపాక శారద మాట్లాడుతూ నగరానికి దీటుగా ఉక్కునగరంలో కూడా చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత విస్కాకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో విస్కా అధ్యక్షులు నేమాని శ్రీనివాసశర్మ, కార్యదర్శి ఎ. కేశవరావు, సభ్యులు ఎ.వి.ఎస్.ఎస్. శర్మ, జి.ఎస్.ఆర్. కిషోర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.